
# సేల్స్‌మన్‌షిప్



బస్సుల్లో బ్యాక్ సీటు మహాడేంజరు. డ్రైవర్ సడెన్ బ్రేకు కొట్టాడంటే మన పని గోవిందా. బొక్కబోర్లాపడి బొప్పికట్టే ప్రమాదం వుంది. మా బంధువుల ఇంట్లో పెళ్లికి హైద్రాబాదు వెళ్లాల్సిన పనిబడ్డది. అప్పుడా బ్యాక్ సీటే శరణ్యమైంది. ఆర్టీసీ దొరతనంవారి పుణ్యమా అంటూ వీడియో ఎత్తేశారు. 'ఈనాటి యీ ఖర్మమేనాటిదో' అని పాడుకుంటూ చతికిలబడ్డాను. నా పక్కన ఒక పెద్దమనిషి కూర్చున్నాడు. ఆయన మెళ్లో రుద్రాక్షలు, చేతిలో జపమాల వున్నాయి. వయసు ఐదుపదులుండవచ్చు.

'ఏవూరు మనది? ఎందాక తమరు!' అని పలకరించాను.

'బస్సు ఎంత వరకూ తీసుకెళ్తే అంతవరకు'

'అదేం!?!'

'ఎర్రబస్సంటే దైవాధీనం బస్ సర్వీస్ కదండీ... పైగా పండగ సీజను.' 'భలేఛాన్సులే... లలలాం లలలాం లక్కీఛాన్సులే' అంటూ ఒక టిన్నర రెట్లు ఛార్జీ వసూలు చేస్తూ... సంస్థ నష్టాల బాటలో నడుస్తున్నదట. వినేవాళ్లు చెవిలో పువ్వు పెట్టుకునిలేరు.

సరే. ఇంతకీ తమరేం చేస్తుంటారు? వృత్తా? వ్యాపారమా?

'నాకు ఒకళ్లచేతికింద పన్జెయ్యటం సుత రామూ యిష్టంలేదు. వంగి వంగి సలాములు కొట్టడం, జీ హుజూర్ మాబాప్ అనడం నా శరీరతత్వానికి పడదు. అందుకని మా పూర్వీకుల కాలం నాటినుంచీ వస్తున్న కులవృత్తినే నమ్ముకున్నా. అదే... సాముద్రికం. మాతాత ముత్తాతలు జ్యోతిషం చెప్పడంలో ఘనాపాఠీలు. నాగురించి గొప్ప చెప్పుకోవడం కాదుగానీ, సంఖ్యాశాస్త్రంలోను, వాడీశాస్త్రంలోనూ కూడా కొద్దోగొప్పో ప్రవేశం వుంది.

'గురూగారూ. మీ ప్రిడిక్షన్స్ ఏవైనా యాక్యురేట్‌గా వచ్చాయా ఇప్పటివరకు?'

'యు.పీ.లో ములాయం దిగిపోయి మాయ వస్తుందన్నాను. ఎక్జిట్ పోల్స్‌కంటే ముందు గుజరాత్‌లో మోడి నెగ్గుతాడని ఘంటాపథంగా చెప్పింది నేను.'

'గురువర్యా! జనవిజ్ఞాన వేదిక, హేతువాద సంఘంవాళ్లు జ్యోతిషం సైంటిఫిక్ కాదంటారే'

'దె ఆర్ ఎన్‌టైటిల్డ్ టు దెయిర్ ఒపీనియన్స్. మనది ప్రజాస్వామ్యదేశం.'

'స్వామీ...'

'ఏమీ...'

'అన్యథా భావించకపోతే ఒక మాట. డాక్టరుకి సుస్తీ చేస్తే మరో డాక్టరు దగ్గరకి వెళ్లినట్లు మీరు మీ చెయ్యి మరొకరికి చూపించుకుంటారా?'

'పెర్టినెంటు క్వెశ్చన్ అడిగావు నాయనా. నా జాతకంలో దీర్ఘాయుష్షు వుంది. నాకు డెబ్బైయ్ వరకూ ఢోకాలేదు. ఇంత రూఢిగా ఎలా చెప్పగలుగుతున్నానంటే నాకు జలగండం, సర్పగండం చిన్నప్పుడే తప్పిపోయినయ్. స్నేహితులు, బంధువులు ఉక్కుపిండం అని బిరుదిచ్చారు.'

'మీరు స్టాలిన్, వల్లభాయ్ పటేల్ ఆ కోవకు చెందుతారు నిస్సందేహంగా.'

'నన్ను స్టాలిన్‌తో పోల్చినందుకు కించిత్ గర్వంగా వున్నా... ఏ స్టాలిన్? చిరంజీవి స్టాలినా? కరుణానిధి కుమారుడు స్టాలినా?

'రష్యా స్టాలినే'

'ఇంతమటుకు లంఖణం చెయ్యటంగాని, కషాయం తాగిగాని ఎరుగను అంటే నమ్మండి'

'మీరు మంచి కన్వర్జేషనలిష్టు అనిపిస్తుంది నాకు'

'నేను మీ రిమార్కును సీరియస్‌గానే తీసుకుంటున్నాను. నేనెలాగూ గోదావరి జిల్లావాణ్ణి'

'అంటే.... తూగోజీయా'

'హాస్యం అనేది మా రక్తంలోనే వుంది. ఆ మాటకొస్తే హాస్యానికి పుట్టిల్లు గోదావరి జిల్లా. ప్రముఖ హాస్యనటులు రేలంగి, అల్లు, రాజబాబు, సునీల్ అంతా గోదావరి జిల్లా వారే కదండీ'

'సారూ. తవరు యింతకీ భాగ్యనగరం ఏ పనిమీద వెళ్తున్నట్లో?'

'నా దగ్గర దాపరికం లేదండి. నా భార్య క్షయవ్యాధితో పోయింది. ఏకాకినైనాను. ద్వితీయ కళత్రాన్ని వెదుక్కునే పన్లో వున్నాను. హైద్రాబాదు నుంచి ఒక ఫ్యామిలీ ఎన్.ఓ.సి. పంపించారు.'

'ఆల్ ది బెస్ట్. నన్ను మెల్లగా నిద్రాదేవి ఆవహిస్తున్నది'

**బి.వి.యస్. లక్ష్మి**

**మొదటి కథ**

'బస్సు జెర్కులకు మీకు నిద్ర ఎట్లా పట్టుం దండీ బాబు. మీరు కుంభకర్ణుడి సంతతి కాదు కదా'

'అమ్మమ్మ ఎంత మాట శలవిచ్చారు?'

'నిద్రొస్తే లాగించండి. అందుకే కామోసు పెద్దలన్నారు. ఆకలి రుచి ఎరగదు. వలపు రూపు ఎరగదు. నిద్ర సుఖం ఎరగదని. తస్స దియ్య. నాకు కూడా ఆవలింతలు ప్రారంభ మైనయ్... నిద్రాదేవి పిలుస్తున్నది.'

మాంచి నిద్రలో మేం ఒకరి భుజం మీద ఒకళ్లం పడి 'సారీ' చెప్పుకున్నాం.

* * *

'ధాం' అనే శబ్దానికి నాకు మెలకువ వచ్చింది. మా బస్సుని అన్‌మాన్డ్ లెవెల్ క్రాసింగ్ వద్ద ఓ గూడ్సు ట్రయిన్ ఢీ కొట్టింది. ఎటు చూసినా హాహాకారాలు, ఆర్తనాదాలు, ఆక్రందనలు. ఎవరి ప్రాణం వాళ్లు రక్షించుకునే ప్రయత్నంలో వున్నారు. హెల్ప్, హెల్ప్ అన్నకేకలు ఎవరూ పట్టించుకునే స్థితిలో లేరు. నేను స్వల్ప గాయాల్తో బైటపడ్డాను. దేవుని కృప అనుకున్నాను. సిద్ధాంతిగారి కోసం గాలించాను. ప్రాణాలు ఎప్పుడో పంచభూతాల్లో కల్సిపోయాయని నిర్ధారించుకున్నాను. కాసేపు నిద్రపోయి లేస్తానన్నాడు మానవుడు. అదే శాశ్వత నిద్ర అయింది. 'మే హిజ్ సోల్ రెస్ట్ ఇన్ పీస్' అని మనసులో అనుకున్నాను. సామాను చెల్లాచెదురైనప్పటికీ లెదర్ బ్యాగు మీద 'పశుపతిశాస్త్రిగళ్. ఎస్ట్రాలజర్, పామిస్ట్ అండ్ న్యూమరాలజిస్ట్. పద్మశ్రీ అవార్డు గ్రహీత' అని వుంది.

* * *

'సార్. నా స్వానుభవం చెప్పాను. మీకేం అన్పిస్తుందిప్పుడు?'

## AVM లిటిల్ స్టోరీస్



ఆదివారం సాయంత్రం ప్రెస్‌క్లబ్‌లో మహా రచయిత శ్రీకృష్ణకు సన్మానం అని కబురొస్తే నేనూ, మహర్షీ వెళ్లాం.

సన్మానం గొప్పగా చేసారు. పత్రికల వాళ్లు, ఆయన గురించి, ఆయన కథల గురించీ తెగ వ్రాసారు. వక్తలు తమ ప్రసంగంలో బాగా పొగిడారు. 'వెయ్యి కథలు రాస్తానని భీషణ ప్రతిజ్ఞ చేసి, తన మాట నిలబెట్టుకున్నారు' అని వక్తలు మళ్లీ మళ్లీ పొగిడారు.

సభ నుంచి తిరిగి వస్తూండగా మహర్షి చెప్పాడు "ఈ శ్రీకృష్ణ నా బాల్యస్నేహితుడే. ఇంటర్ చదివే రోజుల్లో కాలేజీ మ్యాగజైన్‌లో చిన్న చిన్న కథలు రాసేవాడు. అలా కాలేజీ అంతా అతనికి పరిచయం. వాళ్ల నాన్న జర్నలిస్ట్. మాస పత్రిక పెడుతున్నామని, కాలేజీకి సెలవులు ఇచ్చే లోపు అందర్నీ తలా ఒక కథగాని, వారి అనుభవాల్ని వ్యాసరూపంలో గానీ వ్రాసి ఇమ్మని కోరాడు. అందరూ తలా ఒక సమస్య మీద కథలు, వ్యాసాలూ రాసిచ్చారు. నేనూ ఓ కథ రాసిచ్చాను ఆ రోజుల్లో. అలా అవి ఓ వెయ్యిదాకా వచ్చాయని చెప్పాడు శ్రీకృష్ణ. ఆ తర్వాత ఆ కథలన్నీ ప్రతినెలా తన పేరు మీద వేసుకుంటూ సామాజిక స్పృహ ఉన్న రచయితగా స్థిరపడ్డాడు ఈ శ్రీకృష్ణ".

'ఒళ్లు జలదరిస్తుంది. ప్రమాదాలు చెప్పి రావు'

'ఔనా'

'అవును... మృత్యువు ఏరూపంలో కబళి స్తుందో తెలీదు కదా.'

'అందుకనే ప్రమాదభీమా అవసరమం టాను.'

'భీమా ఆవశ్యకతను గురించి వక్కాణించి చెప్తున్నావు. నువ్వు దానికి సంబంధించిన మని షివా?'

'ఎందుకు సార్ ఇన్సూరెన్స్ ఏజెంట్‌ని చూస్తే జనాలు మొహం చాటేస్తారు? మాకొచ్చే కమీషన్‌లో కొంత భాగంతో ఒకటి, రెండు ప్రీమియంలు మేమే కడ్తాం. అవసరమైన చోట సాక్షి సంతకాలు పెడ్తాం. ప్రీమియం కట్టవల సిన తేదీ మీరు మర్చిపోయినా మేము గుర్తు చేస్తాం. పాలసీ మెచ్యూర్ అయిన పిదప మీ సొమ్ము వెంటనే వచ్చేటట్లు చూస్తాం. పెద్దలు కీడెంచి మేలెంచమన్నారు. జస్ట్ ఇప్పుడు మీరే అన్నారు ప్రమాదాలు చెప్పిరావని.'

'ఇదుగో సుత్తి కొట్టకు. సరే... ఒక ప్రపో జల్ ఫారం కొట్టు'

'ఏంటి సార్. మీ లెవెల్‌కి లక్షా చేసేది? నాక్కాదు మీకే అవమానం యిది. పక్కన ఒక సున్నా చేర్చండి సార్'

'తన వీపు కాకపోతే ఊరంతా దేకమన్నాట్ట వెనకొకడు. నాకు బ్యాండు వెయ్యాలని చూడ మాక'.

సార్సార్... మీది జమీందారీ వంశం. మీ తాతగార్ని అపర దేశోద్ధారక అనేవారట. ఆ మహానుభావుడి దౌహిత్రులు మీరు. మీరు పుట్టినపుడే నోట్లో గోల్డెన్ స్పూన్‌తో పుట్టారట. మీ దివాణంలో రోజూ కనీసం యాభై విస్తళ్లు లేస్తాయంటారు. అన్నదానసత్రం, అనాథాశ్రమం కట్టించడమేకాక ఎందరో పేదజంటలకు మీ ఖర్చుతో వివాహం జరిపించారట. మీ యింటి నౌకర్లకు భారీవేతనాలట. మీ కరుణా వీక్షణాలు నా మీద కూడా కాస్త ప్రసరింపజేయకూడదూ?

'నన్ను మరీ మొహమాటంలో పెట్టి ములగ చెట్టు ఎక్కిస్తున్నావోయ్. సరే నీ ఆశను ఎందుకు వమ్ముచేయాలి? నువ్వు అడిగిన సున్నాకు ఇంకో సున్నా చేరుస్తున్నాను. ఇదిగో పోస్ట్ డేటెడ్ చెక్కు. సంక్రాంతి శలవుల తర్వాత ప్రెజెంట్ చెయ్యి. బస్సుదిగేలోగా యింకెక్కడైనా సంతకాలు పెట్టా లేమో చూసుకో.'

'థాంక్యూ సర్. ఎవిరిథింగ్ ఈజ్ ఇన్ ఆర్డర్. మీ హృదయవైశాల్యానికి నా జోహార్లు. ఇది నా విజిటింగ్ కార్డు. ఐయామ్ ఎట్ యువర్ సర్వీస్ ఆల్వేస్.

* * *

'వెల్‌డన్ మైబాయ్. జర్నీలోనే కోటి రూపా యల బిజినెస్ చేసినందుకు హృదయపూర్వ కంగా అభినందిస్తున్నాను. త్వరలో నువ్వు ఛైర్మెన్ క్లబ్ మెంబరుగా ఎదగాలని నా ఆకాంక్ష. కీపప్ దిస్ టెంపో' అన్నాడు డెవలప్‌మెంటు ఆఫీసరు తన టీమ్ మెంబర్ని శ్లాఘిస్తూ.

జోరుగా హుషారుగా షికారు పోదమా హాయిహాయిగా తీయతీయగా అని రింగ్ టోన్ విన్పిస్తూండగా శ్రీమతికి ఖుషీకీ ఖబర్ చెప్పే ఉద్దేశ్యంతో ఇంటి ముఖం పట్టాడు రామారావు. నాటి సామాన్య ఏజెంటు. నేటి మేటి ఏజంటు.

పొగడ్తలకు ఉబ్బిపోని మానవుడుండడు. ఈ బలహీనతను గుర్తించి సొమ్ముచేసుకున్నాడు మన కథానాయకుడు.